గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీచైర్మన్ విఠల్‌రావు

ఖలీల్‌వాడి, మార్చి 5 : గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అధికారులకు సూచించారు. జడ్పీ కార్యాలయంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితా ఎల్లయ్యయాదవ్ అధ్యక్షతన వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిపై స్థాయీ సంఘ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ మాట్లాడుతూ.. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఇబ్బందులు కలుగకుండా ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించాలని, అవకతవకలు జరగకుండా చూడాలని, ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారుల ప్రొటోకాల్ పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీయూలో జాతీయ సదస్సు

డిచ్‌పల్లి, మార్చి 5 : టీయూలో తెలుగు అధ్యయన శాఖ, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం–నెల్లూర్, భారతీయ భాషా సంస్థ – మైసూర్ ఆధ్వర్యంలో తెలుగు ప్రాచీన శాస్త్ర కావ్యాల లక్షల గ్రంథాలు – సమాలోచనలు అనే అంశంపై జాతీయ సదస్సును మంగళవారం నిర్వహించారు. సదస్సు రెండు రోజుల పాటు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలుగు అధ్యయన శాఖ అధ్యక్షుడు లక్ష్మణ చక్రవర్తి, తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్ సంపత్‌కుమార్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. శాస్త్ర గ్రంథాలను చదవడం ద్వారా మన ప్రాచీనులు మనకందించిన శాస్త్రీయ అంశాలను తెలుసుకోవచ్చన్నారు. పావులూరి మల్లన్న గణిత శాస్త్రం, సంగ్రహం నారీ నినాదం, నేత్రదర్శనం గ్రంథాల్లో శాస్త్రీయ అంశాలు దాగి ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, రిజిస్ట్రార్ యాదగిరి, కళాశాల ప్రిన్సిపాల్ హారతి, ఆచార్య కనకయ్య, సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

టీయూ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె

టీయూలో ధర్నా చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

డిచ్‌పల్లి, మార్చి 5 : టీయూలో పనిచేస్తున్న 276 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు వర్సిటీలోని మెయిన్ క్యాంపస్, సారంగపూర్‌లోని బీఈడీ కళాశాల, భిక్కనూరులోని సౌత్ క్యాంపస్‌లో మంగళవారం సమ్మె చేపట్టారు. గతంలో అధికారులు ఇచ్చిన హామీ మేరకు ఆర్పీఎస్ –2020 ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులపై చిన్నచూపు సరికాదని అన్నారు. తమకు యూనివర్సిటీ అధికారులు తగిన న్యాయం చేయాలని కోరారు. సమ్మెకు పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం మద్దతు తెలిపింది.

'ప్రజాపాలన' కేంద్రాల నిర్వహణను పర్యవేక్షించాలి

వీసీలో మాట్లాడుతున్న విద్యుత్ శాఖ కార్యదర్శి రిజ్వి, పాల్గొన్న కలెక్టర్, అధికారులు

కంఠేశ్వర్, మార్చి 5 : ప్రజాపాలన సేవా కేంద్రాలను అధికారులు పర్యవేక్షించాలని, లబ్ధిదారుల ఎంపిక కోసం డాక్యుమెంట్లను ప్రజాపాలన సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయించాలని విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం. రిజ్వి ఆదేశించారు. హైదరాబాద్ నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లతో మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. తెల్లరేషన్ కార్డు వివరాలను ముందుగా వ్యాలిడేట్ చేసి, లబ్ధిదారుడిగా గుర్తించిన అనంతరం గ్యాస్ కనెక్షన్ నంబర్, విద్యుత్ మీటర్ నంబర్ వివరాలను నమోదు చేయాలన్నారు. మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల్లో ఇప్పటికే ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వీసీలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుతో పాటు అదనపు కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

అర్హులు సద్వినియోగం చేసుకునేలా చూడాలి
- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రూ. 500కు వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సేవా కేంద్రాల ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. వివరాల నమోదులో ఏమైనా సందేహాలుంటే కలెక్టరేట్‌లోని ఈడీఎంను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.

పసుపు పంటకు రూ. 20 వేల ధర వచ్చేందుకు కృషి చేస్తా..

■ ఎంపీ ధర్మపురి అర్వింద్

మార్కెట్‌యార్డును పరిశీలిస్తున్న ఎంపీ అర్వింద్

ఖలీల్‌వాడి, మార్చి 5 : పసుపు పంటకు రూ. 20 వేల మద్దతు ధర వచ్చేలా కృషిచేస్తానని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డుకు తరలివస్తున్న పసుపును ఆయన మంగళవారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. రానున్న రోజుల్లో జిల్లాలో అత్యధికంగా పసుపు పంటను సాగు చేయాలని రైతులకు సూచించారు. పసుపు బోర్డును ప్రధాని మోదీ ప్రకటించారని, దానిపై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.

ఏటీఎం కార్డులు మార్చి వరుస మోసాలు

■ ముగ్గురిని మోసం చేసిన నిందితుడి అరెస్టు

వినాయక్‌నగర్, మార్చి 5 : ఏటీఎం సెంటర్ల వద్ద అమాయకులను టార్గెట్‌గా చేసుకొని, వారి కార్డులను మార్చి వరుస మోసాలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన గద్దమిది రమేశ్ అలియాస్ రాజు కొంత కాలంగా ఏటీఎం సెంటర్ల వద్దకు వచ్చే అమాయకులను లక్ష్యంగా చేసుకున్నాడు. సదరు నిందితుడు ఉదయాన్నే బస్సులో నిజామాబాద్ జిల్లాకేంద్రానికి చేరుకుంటాడు. బస్టాండ్ వెనకాల, రైల్వేస్టేషన్ ఏరియాలో ఉన్న ఏటీఎం కేంద్రాల వద్దకు చేరుకొని, డబ్బులు విత్‌డ్రా చేయడం రాని వారిని ఎంచుకుంటాడు. తాను కూడా డబ్బులు డ్రా చేసుకునేందుకు వచ్చినట్లు నటించి, వారితో మాటలు కలిపి డబ్బులు డ్రా చేసి ఇస్తానని నమ్మిస్తాడు. వారి ఏటీఎం కార్డును మిషిన్‌లో పెట్టి పిన్ నంబర్ అడిగి టైప్ చేసి డబ్బులు డ్రా చేయకుండా.. మిషన్ పనిచేయడం లేదని లేక అందులో డబ్బులు లేవని వారిని నమ్మిస్తాడు. తన వద్ద ఉన్న మరో నకిలీ ఏటీఎం కార్డును వారి చేతుల్లో పెట్టి, వారు అక్కడి నుంచి వెళ్లిన అనంతరం డబ్బులు డ్రా చేసుకొని పరారవుతాడు. నిజామాబాద్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు ముగ్గురి ఏటీఎం కార్డులను మార్చి, డబ్బులు కాజేసిన రమేశ్‌ను ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు పర్యవేక్షణలో సిబ్బంది పట్టుకున్నారు. రూ.30 వేల నగదుతో పాటు ఓ నకిలీ ఏటీఎం కార్డును సీజ్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

అన్నపూర్ణేశ్వరీ మాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ

సిరికొండ, మార్చి 5 : మండలంలోని పెద్దవాల్లోట్ సమీపంలో ఉన్న అన్నపూర్ణేశ్వరీ మాతను ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్ మంగళవారం దర్శించుకున్నారు. సిరికొండకు మొదటిసారిగా వచ్చిన ఆయనను కాంగ్రెస్ మండల నాయకులు సన్మానించారు. అంతకుముందు జిల్లాకేంద్రంలో తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం డైరీని ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీని సంఘ ప్రతినిధులు కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన సొసైటీ చైర్మన్లు

కాంగ్రెస్‌లో చేరుతున్న సొసైటీ చైర్మన్లు

డిచ్‌పల్లి, మార్చి 5 : రూరల్ నియోజకవర్గంలోని మెంట్రాజ్‌పల్లి, ముత్తకుంట, గుండారం, బోర్గాం, అర్గుల్, బర్దిపూర్, బాడ్సి, కొలిప్యాక్, పాల్దా గ్రామాల సహకార సంఘం చైర్మన్లు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

బోధన్ మున్సిపాలిటీలోని కౌనిలర్లు..

శక్కర్‌నగర్, మార్చి 5: బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని 4, 36వ వార్డులకు చెందిన కౌన్సిలర్లు డెగావత్ దూపసింగ్ నాయక్, జావిద్ మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తూము శరత్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నారు.

సిరికొండకు చెందిన తాహెర్‌బిన్ హందాన్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా హైదరాబాద్‌లో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. దీంతో సిరికొండ కాంగ్రెస్ నాయకులతో పాటు కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

– సిరికొండ/ కంఠేశ్వర్, మార్చి 5

తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రేమ్‌లాల్

ఖలీల్‌వాడి, మార్చి 5 : తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన రచయిత, టీచర్ బానోత్ ప్రేమ్‌లాల్‌ను నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీశ్‌రెడ్డి తెలిపారు. కొన్నేండ్లుగా పత్రికల్లో శీర్షికలు, వ్యాసాలు రాస్తున్న ప్రేమ్‌లాల్ ప్రతిభను గుర్తించి నియామకం చేసినట్లు పేర్కొన్నారు.

పల్స్‌పోలియో కేంద్రాల తనిఖీ

బస్టాండ్‌లో చిన్నారికి చుక్కల మందు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విద్య

బోధన్, మార్చి 5: మూడు రోజులుగా నిర్వహిస్తున్న పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా చివరిరోజైన మంగళవారం పలు కేంద్రాలను డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విద్య తనిఖీ చేశారు. నిర్దేశించిన లక్ష్యం పూర్తిచేసేందుకు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తున్నారు. బస్టాండ్లలో పల్స్‌పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న పలువురు చిన్నారులకు సైతం పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఈ కేంద్రాలను డాక్టర్ విద్య తనిఖీ చేశారు.

పాఠశాలకు సీసీ కెమెరాల విరాళం

వర్ని, మార్చి 5 : మండలంలోని జలాల్‌పూర్ జడ్పీహెచ్‌ఎస్‌కు వర్ని తహసీల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించే సింగంపల్లి సురేందర్ సీసీ కెమెరాలను మంగళవారం విరాళంగా అందజేశారు. హెచ్‌ఎం నరేందర్‌కు కెమెరాలను అందజేయడంతోపాటు పాఠశాల గేట్లకు మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాయాగౌడ్, నరెడ్ల బాలు, గోవర్ధన్, వీరప్ప, రామకృష్ణ పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి ఇన్వర్టర్..

కోటగిరి, మార్చి 5 : మండల కేంద్రంలోని అమ్మ అనాథాశ్రమానికి కోటగిరికి చెందిన తాటి రాములు మనుమళ్లు సాయిరాం, సంతోష్ ఇన్వర్టర్‌ను మాజీ సర్పంచ్ స్వరూప చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఆశ్రమాన్ని 2009లో పావని ప్రారంభించి, ఎంతో మంది అనాథలు, దివ్యాంగులకు అండగా నిలుస్తున్నారని మాజీ సర్పంచ్ కొనియాడారు.

నాటిక ప్రదర్శనలో ధర్మారం గురుకుల విద్యార్థుల ప్రతిభ

డిచ్‌పల్లి, మార్చి 5 : జిల్లాకేంద్రంలోని శంకర్ భవన్ పాఠశాలలో నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఏకో స్కూల్‌కు చెందిన విద్యార్థులకు ఆల్టర్నేటివ్స్ టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అంశంపై నాటిక ప్రదర్శనను సోమవారం ఏర్పాటు చేశారు. ఇందులో ధర్మారం గురుకుల పాఠశాలకు చెందిన 9వతరగతి విద్యార్థులు వైష్ణవి, చైత్ర, మమత, శ్రీనిధి, 8వ తరగతికి చెందిన సిరి సహస్ర బృందం ప్రతిభ కనబర్చి జిల్లాలో మొదటి స్థానం సాధించింది. విద్యార్థులకు రూ. 3 వేల నగదు బహుమతి అందజేశారని ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు హౌస్ టీచర్స్ దమయంతి స్వప్న, ఉమారాణి, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

ఎల్లారెడ్డిపల్లిలో క్రికెట్ టోర్నమెంట్

ఇందల్వాయి, మార్చి 5 : మండలంలోని ఎల్లారెడ్డిపల్లిలో యువజన సంఘాల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం నిర్వహించారు. విన్నర్‌గా అంబేద్కర్ యువజన సంఘం, రన్నర్‌గా శివాజీ యూత్ గెలుపొందగా.. గ్రామపెద్దలు బహుమతులు అందజేశారు.

బేటీ బచావో- బేటా పడావోపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న జిల్లా సంక్షేమాధికారిణి రసూల్ బీ

సిరికొండ, మార్చి 5 : మండలకేంద్రంలోని రైతువేదికలో బేటీ బచావో – బేటీ పడావో అంశంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమాధికారిణి రసూల్ బీ హాజరై మాట్లాడారు. ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా పెంచాలన్నారు. మహిళలు ఇంట్లో, సమాజంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, చట్టాలు, మహిళల హక్కులు, మహిళాశిశు సంక్షేమశాఖ అందిస్తున్న సేవలపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా సాధికారిత అధికారిణి పుష్ప, పోషణ్ అభియాన్ కో–ఆర్డినేటర్ రాంబాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిణి, సవిత, తహసీల్దార్ రవీంద్రరావు, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, సీడీపీవో స్వర్ణలత, చైతన్య, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

■ **భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతాలు** –సుభాష్‌నగర్, మార్చి 5 : నగరంలోని 50వ డివిజన్‌లో ఉన్న నల్ల హనుమాన్ ఆలయ ప్రాంగణంలో రెడ్డి, కాపు సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను మంగళవారం నిర్వహించారు. పూజల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని అన్నదానం చేశారు.

■ **తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి** – ధర్పల్లి, మార్చి 5 : ఎండలు తీవ్రమవుతున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపీవో రాజేశ్ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో పనిచేస్తున్న, పనిచేయని బోరుబావుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించారు. 220 బోర్లకు 189 పని చేస్తున్నాయని ఎంపీవో తెలిపారు.

■ **ఉచిత కంటి పరీక్షలు** - డిచ్‌పల్లి, మార్చి 5 : మండలంలోని ధర్మారం(బీ) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆప్తాల్మిస్ట్ శ్రీకాంత్ మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించారు. 273 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు చేసినట్లు హెచ్‌ఎం సంధ్యానాయక్ తెలిపారు. దృష్టిలోపం ఉన్నవారికి త్వరలోనే కంటిఅద్దాలను అందజేస్తామని సంస్థ ముఖ్య కార్యనిర్వాహణాధికారి రాజేంద్రకుమార్ విక్రం తెలిపారు.

■ **మోడల్ స్కూల్ కేంద్రం పరిశీలన** - రుద్రూర్, మార్చి 5 : మండల పరిధిలోని మోడల్ స్కూల్ ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఎస్సై మహేందర్ మంగళవారం పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ప్రిన్సిపాల్ నరేందర్ వివరించారు.

■ **వాహనాల తనిఖీ** –ఇందల్వాయి, మార్చి 5 : మండల కేంద్రంలో ఎస్సై మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. నిబంధనలు పాటించని వారికి జరిమానా విధించారు.

■ **సీసీ రోడ్డు పనులకు భూమిపూజ** – ఇందల్వాయి, మార్చి 5: మండలంలోని సిర్నాపల్లి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్ఐసీ గంగాధర్ మంగళవారం భూమిపూజ చేశారు. ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

■ **పథకాలపై అవగాహన:** ఆర్మూర్‌టౌన్, మార్చి5: పట్టణంలోని 30వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు రమణతో పాటు నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలుచేస్తుందన్నారు.

■ **దోన్‌పాల్‌లో వైభవంగా రథోత్సవం:** మోర్తాడ్, మార్చి5: మండలంలోని దోన్‌పాల్ గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి జాతరను పురస్కరించుకొని సోమవారం రాత్రి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రథయాత్రకు ముందుగా ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవంలో సుహాసినులు మంగళహారతులతో పాల్గొనగా.. గ్రామం గోవింద నామస్మరణతో మార్మోగింది.

■ **స్టేడియం నిర్మాణానికి విరాళం :** ముప్కాల్, మార్చి 5: మండల కేంద్రంలో ఇండోర్ స్టేడియం నిర్మాణ కోసం మండల కేంద్రానికి చెందిన కొమ్ముల సంకీర్త్ రెడ్డి(యూఎస్ఏ) రూ.50 వేలు అసోసియేషన్ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతను శాలువాతో ఘనంగా సన్మానించారు. సభ్యులు కబడ్డీ గంగాధర్, రిటైర్డ్ ఉద్యోగులు నునుగొండ అంజయ్య, పుష్పనాథ్ రెడ్డి,టి. సాయన్న, గంగారాం, ముస్కు మోహన్ ఉన్నారు.

■ **డ్రైనేజీ పనులు ప్రారంభం:** ఆర్మూర్‌టౌన్, మార్చి 5: ఆలూర్ మండల కేంద్రంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు తహసీల్దార్ నరేశ్ మంగళవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ..ఉపాధి హామీ నిధులు రూ.5 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.

■ **గోదాం నిర్మాణానికి భూమిపూజ:** బోధన్ రూరల్, మార్చి 5: బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్ తండాలో గోదాం నిర్మాణానికి డీసీసీబీ డైరెక్టర్, విండో చైర్మన్ గిర్దవర్ గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాశంకర్, నాగేశ్వర్‌రావు మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో 250 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ కోసం రూ.25 లక్షలతో గోదామును నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, గణపతిరెడ్డి, డైరెక్టర్లు, మాజీ ఉప సర్పంచ్ విఠల్‌నాయక్, విశ్వనాథ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బాల్కొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

వేల్పూర్, మార్చి 5 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతూ ఎల్ఆర్ఎస్‌పై తీసుకున్న నిర్ణయానికి నిరసనగా నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడారు. బాల్కొండ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉదయం 10 గంటలకు ధర్నా చేపట్టనున్నట్లు ఆర్టీఏ సభ్యుడు రేగుళ్ల రాములు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

మోర్తాడ్/ ఏర్గట్ల, మార్చి5: ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిరసనగా కేటీఆర్ పిలుపు మేరకు బుధ, గురువారాల్లో నిర్వహించే ఆందోళన కార్యక్రమాలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పార్టీ మోర్తాడ్, ఏర్గట్ల మండలాల అధ్యక్షులు కల్లెడ ఏలియా, ఎనుగందుల రాజపూర్ణానందం పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు మంగళవారం వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. బుధవారం బాల్కొండలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి ఉదయం 10 గంటల వరకు తరలిరావాలని కోరారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Kanderi Ramulu** S/o Venkatadri, Aged 52 Yrs, Occ: Business, R/o H.No. 9-5-52, Gajulpet, Burudugally, Nizamabad mortgage of the schedule referred property of **Kanderi Ramulu & Kanderi Madan Mohan** (Co-Borrower). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

All that the Part of Open Plot No.D1-19 together with RCC Roofed shop, situated in ward No.12, Block No.5 at Arsapally, A.P.I.I.C Notified Industrial area (Auto nagar), Nizamabad within the limits of notified Industrial Area, Local Authority, Nizamabad **Admeasuring** Total area 100.69 Sq. Yds or 84.18 Sq.Mtrs Plinth area RCC Roof 444.67 Sq.fts The said part of plot No.D1-19 is covered by Sy. Nos.2345 to 2399 of Nizamabad shivar (Arsapally), Nizamabad, under the Jurisdiction of Regn. Sub Dist and Regn. Dist Nizamabad (Subject matter to the Regd. Sale Deed Doct No.7041/2011 Dt.12.08.2011 SRO Nizamabad) **Bounded as below, North :** 40'-0" wide Road No.4 **South :** Plot No.(D1-20) **East:** Part of same Plot No.(D1-19) of Vendor sold to Sri Syed Mazhar **West :** 40'-0" wide Road No.2

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

బీసీ బాలుర కళాశాల హాస్టల్ వార్డెన్‌గా నవీన్

శక్కర్‌నగర్, మార్చి 5: బోధన్ పట్టణంలోని బీసీ బాలుర కళాశాల వసతిగృహ సంక్షేమ అధికారిగా బోధన్‌లోని ఎస్సీ సంక్షేమశాఖ 'ఏ' వసతిగృహ సంక్షేమ అధికారి నవీన్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, నవీన్ తనకు కళాశాల వసతిగృహాల పర్యవేక్షణపై అవగాహన లేదని, తాను ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహించలేనని సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. తనకు కేటాయించిన ఇన్‌చార్జి బాధ్యతల ఉత్తర్వులు రద్దు చేయాలని కలెక్టర్ కార్యాలయంలో నివేదించినట్లు సమాచారం. బీసీ శాఖలో పలు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న వసతిగృహాల సంక్షేమ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని, సంబంధం లేని వారికి అప్పగించవద్దని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా సదరు వసతి గృహంలో విద్యార్థి హత్య జరిగిందని, ఈ విషయాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయి బాధ్యతలతో అధికారిని నియమించాలని కోరుతున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● అర్హులందరికీ గృహజ్యోతి
● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ఎరాజ్‌పల్లిలో పంచాయతీ భవన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్ రూరల్/రెంజల్/నవీపేట, మార్చి 5: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. అర్హులందరికీ గృహజ్యోతి పథకాన్ని వర్తింపజేస్తామని పేర్కొన్నారు. మంగళవారం ఆయన పలు మండలాల్లో పర్యటించారు. బోధన్ మండలం ఎరాజ్‌పల్లి గ్రామంలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అంగన్‌వాడీ భవనం, గోదాము నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. రెంజల్ మండలంలోని సాటాపూర్, నవీపేట్ మండలం తడ్‌గాంలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. త్వరలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. అర్హులై ఆరు గ్యారెంటీలు పొందనివారు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ ద్వారా దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, ప్రజలకు ఇబ్